www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 14 సెప్టెంబర్ 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పటిష్టంగా ఓటరు జాబితా సవరణ

ప్రజాశక్తి-నెల్లూరు :ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం జిల్లాలో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం తన ఛాంబర్‌లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ పై వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో గుర్తించిన, పెండింగ్ లో ఉన్న అన్ని ఓటరు క్లెయిములు, అభ్యంతరాలను పరిష్కరిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు తప్పులకు తావులేని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసు కుంటుందన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియపై సూచనలు ఉంటే వెంటనే అందజేయాల్సిందిగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. డి ఆర్ ఓ వెంకట నారాయణమ్మ, వైసిపి ప్రతినిధి మందల వెంకట శేషయ్య, టిడిపి ప్రతినిధి భువనేశ్వర ప్రసాద్, బిజెపి నాయకులు శ్రీరామ్ పాల్గొన్నారు.

నేటి నుంచి భ.ని.కా. జాతీయ సమావేశాలు

- ప్రదర్శన, బహిరంగసభ
- జాతీయ వర్కింగ్ ఫెడరేషన్ నేతలు
- జెఎస్ కళ్యాణ మండపంలో ప్రతినిధుల భేటి

జాతీయ భవన నిర్మాణ కార్మిక సంఘం (కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ కమిటీ సమావేశాలు నేటి నుంచి నాలుగు రోజులు నెల్లూరు నగరంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు సాయంత్రం నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. సమావేశాల కోసం సర్వం సిద్ధం చేశారు. దేశ నలుమూలల నుంచి 140 మంది నేతలు ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. జాతీయ వర్కర్స్ ఫెడరేషన్ నేతలు, సిఐటియు నేతలు నగరానికి చేరుకుంటున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జాతీయ నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు నాలుగు రోజులపాటు నగరంలో జాతీయ సమావేశాలకు డాక్టర్ శేషారెడ్డి కళ్యాణ మండపం సిద్ధమైంది.తొలి రోజులు ర్యాలీ బహిరంగసభ, జరగనుంది. దేశంలో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి140 మంది సభ్యులు హాజరుకానున్నారు. కేంద్రం కార్మిక చట్టాలు రద్దుకు పూనుకోవడం, నిర్మాణ రంగ కార్మికులకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వకపోవడం, బోర్డు ద్వార సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పనిచేసే చోట, ప్రమాదం జరిగిన సమయంలో బీమా అందించడం, ఎపిలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ, పెండింగ్ పథకాల సాధన, పెన్షన్, పిల్లలకు స్కాలర్ షిప్పులు, గృహనిర్మాణానికి రుణాలు, సాధించే విషయంపై దేశవ్యాపితంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి భవన్‌లో నేటి నుంచి 17వతేదీ వరకు నాలుగు రోజులు పాటు సమావేశాలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి ఆ సంఘం నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి రోజు ర్యాలీ బహిరంగసభ, మూడు రోజులు ప్రతినిధుల సభ జరగనుంది. జాతీయ సమావేశాల సందర్భంగా నగరంలోని విఆర్‌సి, రామలింగాపురం, ముత్తకూరు., చిల్డర్‌పార్క్, అపోలో సెంటర్‌లో స్వాగత ఏర్పాట్లు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిఐటియు నగర కార్యదర్శితోపాటు భవన నిర్మాణ కార్మిక సంఘ నేత అల్లాడి గోపాల్, కాయం శ్రీనివాసులతో పాటు పలువురు నేతలు ఏర్పాట్లు పరిశీ లిస్తున్నారు.

నేడు ర్యాలీ, బహిరంగ సభ

జాతీయ భవన నిర్మాణ సంఘం అల్ ఇండియా కమిటీ సమావేశాలు నేటి నుంచి నెల్లూరు నగరంలో జరగనున్నాయి. మధ్యాహ్నం 4 గంటలకు స్థానిక విఆర్‌సి గ్రౌండ్ నుంచి ప్రదర్శన జరుగుతుంది. రామలింగాపురం సెంటర్ మీదుగా ముత్తుకూరు గేట్ వద్దకు చేరుకుటుంది. సాయంత్రం 5 గంటలకు అక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు కె. హేమలత, జాతీయ ప్రధాన కార్యదర్శి యుపి జోసఫ్, జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు, కేరళ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వి.శశికుమార్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రమణరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి. నరసింహారావు, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి గోపాల్, అధ్యక్షులు చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

మేయర్ వైసిపి గూటికి..!

- సజ్జలతో ప్రత్యేక భేటి
- భారీగా తాయిలాలు
- సిఎం అపాయింట్‌మెంట్ ఆలస్యం
- విజయవాడలోనే మకాం

మేయర్ స్రవంతి సొంత గూటికి వెళ్లడానికి సిద్ధమైంది.“ శ్రీధరన్న నా ప్రాణం, ఆయనతోనే నా ప్రయాణం, మాకు రాజకీయ భిక్ష పెట్టింది ఆయనే ” అంటూ నిన్నటి వరకు చెప్పిన మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్దన్ ఇప్పుడు ప్లేట్ ఫిరాయించారు. నాలుగు రోజుల నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్న వారు తాజాగా వైసిపి పెద్దలు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసినట్లు తెలిసింది. ముఖ్యమంత్రిని కలిసి పార్టీలో చేరాలని ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. సిఎం అపాయింట్‌మెంట్ దొరకలేదని తెలిసింది. విజయవాడలోనే మకాం వేసిన వారు, సిఎంను కలిసిన తరువాత నెల్లూరు రానున్నట్లు తెలిసింది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాల్లో ఎప్పుడు ఏమైనా జరగొచ్చు. ఎవరు ప్రయోజనాలు వారివే. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గిరిజన మహిళకు మేయర్ పదవి దక్కింది. వైసిపిలో ఉన్న సమయంలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్రవంతికి అవకాశం కల్పించారు. ఆయన ఇటీవల వైసిపిని వదిలి టిడిపి వైపు వచ్చారు. తనకు రాజకీయ అవకాశం కల్పించడం, మేయర్ కావడానికి శ్రీధర్‌రెడ్డి సహకరించడంతో ఆయనతోనే ఉండాలని తొలి నిర్ణయం తీసుకున్నారు. మేయర్ ఆమె భర్త జయవర్దన్ నిన్నటి వరకు శ్రీధర్‌రెడ్డి వైపు ఉన్నారు. అధికారపార్టీకి దూరంగా జరగడంతో కార్పొరేషన్‌లో ఆమెకు ఎలాంటి పనులు జరగడం లేదు. కార్పొరేటర్లకు ఆమెకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. అధికారపార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం వల్ల ప్రయోజనం లేదని భావించిన వారిద్దరు అధికార వైసిపిలో చేరడానికి సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రిని కలిసిన తరువాత జిల్లా నేతలను కలవనున్నట్లు తెలిసింది. విజయవాడలో మకాం వేసిన స్రవంతి దంపతులు తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయం, సజ్జల రామకృష్ణారెడ్డితో ప్రత్యేకంగా భేటి అయినట్లు సమాచారం. ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి బిజీగా ఉండడంతో అపాయింట్ మెంట్ దొరకలేదని తెలిసింది. ఢిల్లీ నుండి వచ్చిన తరువాత సిఎంను కలిసే అవకాశాలున్నాయి. అధికారపార్టీ నేతలు భారీగా తాయిలాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంట్రాక్టరు పనులు, ప్రత్యేక నిధులు, వంటి అశ చూపినట్లు ప్రచారం సాగుతోంది. ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి స్రవంతి విషయంలో ఏం మాట్లాడడం లేదు. ఎవరి నిర్ణయం వారిది అన్నట్లు వ్యహరిస్తున్నట్లు తెలిసింది. నేడో, రేపో అధికారికంగా వైసిపిలో చేరి, నగరానికి రానున్నారు.

పి స్రవంతి, మేయర్

15 నుంచి ‘జగనన్న ఆరోగ్య సురక్ష’

సిఎం వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ ఎం హరినారాయణన్, అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సిఎం జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిన అన్ని జిల్లాల కలెక్టర్ల తో సమావేశమై, రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15వ తేదీ నుంచి 45 రోజుల పాటు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై సమీక్షించారు. కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ ఎం హరి నారాయణన్, కార్పొరేషన్ కమీషనర్ వికాస్ మర్మత్, జడ్పి సీఈఓ చిరంజీవి, డిపిఓ సుస్మిత, డిఆర్డీఏ పిడి సాంబశివా రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవాని, ఐటీడీఏ పిఓ మందా రాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య ఉన్నారు.

ఉలవపాడు :స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ఆరోగ్య సురక్ష సమావేశం జరిగింది.ఎంపిడిఓ ఎల్ చెంచమ్మ, తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, విద్యాశాఖ అధికారి ఎంఈవి ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడారు. చెంచమ్మ మాట్లాడారు. డాక్టర్ కె శ్రీనివాసరావు, ప్రసాద్ రావు మాట్లాడారు. ఎంఇఒ 2 రమణయ్య పాల్గొన్నారు.

చరణ్‌కి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎన్‌సిసి కార్యాలయంలో నిర్వహించిన రిపబ్లిక్ డే క్యాంపు 2024 సంబంధించిన కేడేట్ల ఎంపిక సందర్భంగా ఇటీవల నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ ప్రతిభా పరీక్షలో నగరంలోని కెఎస్ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థిని సాయి.చరిణి 180మార్కులకు గాను 155మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. శుభ సందర్భంగా నెల్లూరు 10 ఆంధ్ర నౌకా దళం విభాగాధిపతి లెఫ్టెంట్ కమాండర్ వినయ్ రామచంద్రన్ కే. ఎన్. ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాల అసోసియేట్ ఎన్. సి. సి. ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు వివిధ పాఠశాలల ఎన్ సి సి కేడేట్ల సమక్షంలో చరిణిని శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో ఎన్ సి సి. సెకండ్ ఆఫీసర్ సి. వి. నాగరాజు, థర్డ్ ఆఫీసర్ మస్తానయ్య పాల్గొన్నారు

సదరన్ ట్రావెల్స్ బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా కమిటీ ఛైర్‌పర్సన్, విపిఆర్ ఫౌండేషన్ కోఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరులోని మినీ బైపాస్ రోడ్డులో బుధవారం శ్రీనివాస అగ్రహారం వద్ద సదరన్ ట్రావెల్స్ నూతన బ్రాంచి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమెకు సదరన్ ట్రావెల్స్ ఎండీ కష్ణమోహన్, ఇతర ముఖ్య సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరు బ్రాంచిని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కష్ణమోహన్... సదరన్ ట్రావెల్స్ అందిస్తున్న సేవలను గురించి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి వివరించారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సదరన్ ట్రావెల్స్ నెల్లూరు బ్రాంచి ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరులో ఈ బ్రాంచి ఏర్పాటుకు ముందుకొచ్చిన సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. దాదాపు 50 సంవత్సరాలుగా కస్టమర్లకు మంచి సేవలు అందిస్తూ ముందుకు సాగడం గొప్ప విషయమన్నారు. వచ్చే సంవత్సరానికి 50 బ్రాంచిలు ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేయడం శుభ పరిణామ మన్నారు. నెల్లూరు ప్రజలకు కూడా ఇదే విధంగా సంతప్తికరమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. జిల్లావాసులందరూ సదరన్ ట్రావెల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ఎండి ఏ. కష్ణమోహన్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రెసిడెంట్ టంగుటూరి రామకష్ణ, సంస్థ ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టులపై శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర, శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలతో బుధవారం కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కందుకూరు డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ శాస్త్రీయ ప్రాజెక్టు పోటీలపై శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని కందుకూరు డివిజన్ ఉపవిద్యా శాఖ అధికారి శ్రీనివాసరావు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. మొత్తం 38 మంది డిబిషన్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయకర్త జెవి రమేష్ సమన్వయంతో జరిగింది.

15న ‘చలో విజయవాడ’

ప్రజాశక్తి-కందుకూరు : అగ్రిగోల్డ్ నిందితులను శిక్షించండి.. బాధితుల డిపాజిట్లు ఇప్పించండి.. అనే నినాదంతో ఈ నెల 15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బోయపాటి శ్రీను మాట్లా డారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కాలేద న్నారు. ఎస్ సింగయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, అత్తంటి శివకష్ణ పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : చినపవనిలో నూతనంగా మంజూరైన పింఛన్లను గ్రామ సర్పంచ్ దామా సీతా రామయ్య లబ్ధిదారులకు అందజేశారు. గురువారం గ్రామంలోని సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో వృద్యాప్య ఫించన్లు 12, డప్పు కళకారుల ఫించన్లు 3,చర్మకారులు ఫించన్లు 3,వికలాంగుల పించన్లు 3,విడో ఫించన్లు 3 మంజూరైనట్లు సర్పంచ్ సీతా రామయ్య చెప్పారు. 24 మంది లబ్ధిదారులకు నగదును ఇచ్చారన్నారు. పంచాయితీ కార్యదర్శి సాయిప్రియ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పివి రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - లింగసముద్రం : సుప్రీమ్ కోర్టు సీనియర్ న్యాయవాది పద్మభూషణ్' కీ.శే. పవని పరమేశ్వరరావు న్యాయవాదులకు ఆదర్శప్రాయుడని రాష్ట్ర హైకోర్టు న్యాయవాది పవని శివకుమార్ పేర్కొన్నారు. పరమేశ్వరావు 6వ వర్ధంతి సందర్భంగా బుధవారం లింగస ముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారుఆయన మాట్లాడు తూ పి.పి రావు మొగిలిచర్ల గ్రామంలో జన్మించి సుప్రీమ్ కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పనిచేసిన ఆయన ఎన్నో సంచలనాత్మక కేసులను గెలించి న్యాయ కోవిదులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. తొలుత పి.పి.రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాలర్పించారు. లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాల కొండారెడ్డి, లింగస ముద్రం, మొగిలిచర్ల ఉన్నత పాఠశాలల ప్రధా నోపా ధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, కె.సూర్యప్రకాశ్‌రావు, లింగసముద్రం మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, న్యాయవాది మదాల మనోజ్, ఉన్నారు.

సభలో మాట్లాడుతున్న న్యాయవాది

ఎంఇఒకు సన్మానం

తోటపల్లిగూడూరు :ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైందని, మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు అందుకున్న ఎంఇఒ వేణుగోపాల్ రెడ్డికి మండలంలోని సౌత్ ఆములూరు ప్రాధమికోన్నత పాఠశాలలో చిన్న చెరుకూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. హెచ్ఎం అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు. ఇంకా మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసనాయుడు, హెచ్ఎం అహ్మద్ బాషా మాట్లాడారు. అవార్డుగ్రహీత వేణుగోపాల్ రెడ్డిని శ్రీనివాస నాయుడు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మా నించారు. సౌత్ ఆములూరు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు

నెల్లూరు :రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు పెరుగుతున్న ప్రజాభరణ చూసి ఓర్వలేక అభ్రద్రతాభావంతో వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం టిడిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో 'బాబుకు తోడుగా మేము సైతం' అంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో పనబాక లక్ష్మి పాల్గొని మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబునాయుడు అరెస్టు సక్రమమైంది కాదని, మాజీ ఐఏఎస్ అధికారి రమేష్ ఇటీవల చేసిన ప్రకటనతో నిర్ధారణ అయిందన్నారు. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్బంధాలు, పాశవిక చట్టాలతో పనిలేకుండా ప్రజలందరూ గుసగుసల ఉద్యమం ప్రారంభించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి పిలుపు మేరకు కందు కూరులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ప్రజలు భారీగా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సారధ్యంలో కందుకూరులోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ప్రారంభమైన దీక్షలకు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం సహా పలువురు ముఖ్య నేతలు దీక్షలో కూర్చున్నారు. తొలుత పార్టీ నేతలు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారచు. తర్వాత పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి రామయ్య, ఘట్టమనేని చెంచు రామయ్య తదితరులు దీక్షలను ప్రారంభించారు. తొలిరోజు వలేటివారిపాలెం మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రకాశం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సన్నేబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయవాదులు బెజవాడ కష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు, మురళీధర్, శంషుద్దీన్, వెంకటేశ్వరరావు శిబిరం వద్దకు వచ్చి దీక్షలకు సంఘీ భావం ప్రకటించారు. సాయంత్రం శివరాం , నాగేశ్వరరావుకి, ఇతర నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో చంద్రబాబు నాయుడు నేరం చేసినట్లు ఒక్క చిన్న ఆధారం కూడా లేదన్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ పిలుపుమేరకు ఆయన కార్యాలయం వద్ద తెలుగు తమ్ముళ్లు బుధవారం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ముందుగా కార్యక్రమాన్ని సంగా రాముకు బత్తిన వెంకటేశ్వర్లు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సైకో పోవాలి సైకిల్ రావాలంటూ టిడిపి నాయకులు నినాదాలు చేశారు. నిరవధిక నిరాహార దీక్షలో మాదాల రవీంద్ర, పాలడుగు మనోజ్, నల్లమోతు శ్రీహరి, సంగ రాము, కందుకూరు మండల ప్రధాన కార్యదర్శి కల్వకూరి మణికుమార్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరులో మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ పక్కన ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు అర్బన్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపికి ఓటమి తప్పదని సర్వే రిపోర్టు రావడంతో జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని అందుకనే మన అధినాయకుని అక్రమ అరెస్టు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పట్ట చంద్రబాబు, లోకేష్ పట్ట ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓటమి భయంతో ఈ సైకో ప్రభుత్వం తమ అధినేత చంద్రబాబు నాయుడిని అక్రమ అరెస్టు చేయడం దారుణం అన్నారు. పనబాక లక్ష్మీ మాట్లాడుతూ మన నాయకుడికి ప్రాణహాని ఉందని బాబుని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. నగర అధ్యక్షులు మామిడాల మధు, కరిముల్లా పాల్గొన్నారు.

నెల్లూరు నగర నియోజకవర్గంలో..

అభివృద్ధి పనులు ప్రారంభం

పాదలకూరు : వచ్చే ఎన్నికల్లో జగన్ రెండో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలో బుధవారం ఆయన వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు బజార్ సిఇఒ నందకిషోర్ రెడ్డి, పొదల కూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు పి. రమణారెడ్డి, కోణం. చిన్న బ్రహ్మయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

ఎస్‌సి వర్గీకరణ కోరుతూ దీక్షలు

నెల్లూరు :ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తామని ఎంఎస్‌పి ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ పేర్కొన్నారు. ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల18వ తేదీ నుంచి 22 తేదీ వరకు జరిగే అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని, అందుకు ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో పాలక,ప్రతిపక్ష పార్టీలు ఎస్సీ వర్గీకరణ పై కషి చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు సాగుతున్నాయి.

మాట్లాడుతున్న కంచర్ల విజయ్ శ్రీనివాస్

‘ప్రకాశం’లో వర్క్‌షాప్

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ,కమ్యూనికేషన్ విద్యార్థులకు నాలుగు రోజుల వర్క్ షాప్ బుధవారం ప్రారంభమైంది. విశిష్ట ఇన్నోవేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.సాయి సాందీప్ ఈ వర్క్ షాప్ ద్వారా ప్రకాశం డిప్లొమా విద్యార్థులకు ప్రత్యేకంగా ఐ.యస్.ఓ ,కేంద్ర ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఇన్నోవేటర్ సర్టిఫికేట్ ను అందజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇన్నోవేటర్స్ వెబ్ సైట్‌లో మెంబర్ షిప్‌ను అందజేస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన డిప్లొమా విద్యార్థులకు ట్రైనింగ్ , ఉద్యోగ కల్పన భరోసాని ప్రకటించారు. కాలేజ్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ విద్యార్థులనుద్దేశించి ఈ వర్క్ షాప్ ను క్రమశిక్షణతో విజయవంతంగా పూర్తి చేసి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. విశిష్ట సంస్థ ఇస్తున్న మెంబర్ షిప్ ద్వారా ఇన్నోవేటర్స్ వెబ్ సైట్ ని పరిశోధించి డిప్లొమా విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను చేయాలని సూచించార

తిరుమల సైకిల్ యాత్రలో విషాదం

- ఒకరు మృతి - ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : ఒంగోలు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న లారీ, ఆటోను ఢీ కొట్టడంతో పంట కాలువలో పడిన ఆటోలో ఒకరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం ముసునూరు జాతీయ రహదారి బ్లూమ్యాన్ డాబా వద్ద చోటు చేసుకుంది. అనంతరం వారిని 108 వాహనం ద్వారా కావలి వైద్యశాలకు తరలించారు. వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా రాజనగరం మండలం నరేంద్రపురం గ్రామం నుండి సుమారు 400 మంది తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం సైకిల్ మీద బయల్దేరినట్లు తెలిపారు. వారికి వంట తయారు చేసుకోవడానికి శీను ఆటోలో వంట సామాగ్రి, వంట మనుషులు ఆర్జె నాగేశ్వరరావు, తర్ర శీను, మారెడ్డి రాంబాబు, గుత్తుల రాజా, ఉల్లి విష్ణుమూర్తి, అనువారిని ఆటోలో ఎక్కించుకొని తిరుమలకు బయల్దేరి వస్తుండగా మార్గం మధ్యలో కావలి ముసునూరు సమీపంలో ఉన్న బ్లూమ్యాన్ డాబా ఎదురుగా వచ్చేసరికి ఒంగోలు నుండి నెల్లూరు వైపు వస్తున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఆటో ఎనుక వైపు ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మృతి చెందడంతో, ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పై రిపోర్ట్ మేరకు రూరల్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి-కావలి : ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న జనసేన నాయకులు హుటాహుటిన సంఘటనా స్థలానికి, హాస్పిటల్‌కు వెళ్ళి, వీరికి అండగా ఉండి వారికి కావాల్సిన ఏర్పాట్లు చేసి 400మందికి భోజన సదుపాయాలు కల్పించారు. జనసేన కార్యకర్తలు ఆలా శ్రీనాథ్, సుధీర్, పోబ్బా సాయి, సమ్మన వేంకట సుబ్బయ్య, నాగార్జున, నయీం, ప్రవీణ్, రవి, ఆది, జానీ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ కాన్వాయ్ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కావలి : విట్స్ కాలేజీలో నాలుగో సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న ఇమిడిశెట్టి.సాయి బుధవారం ఉదయం 8 గంటలకు బుడంకుంట నుండి విట్స్ కాలేజీకి తన బైక్‌లో వెళ్తుండగా, జలదంకి రోడ్డులో ఎంఎల్ఎ కాన్వాయ్ ఢీ కొట్టింది. సాయికి సుమారు అయిన గాయాలు తగలడంతో కాన్వాయ్‌లోని కొంతమంది వ్యక్తులు, కావలిలోని ప్రవీణ్ హాస్పిటల్లో చేర్చారు. ఇది తెలుసుకున్న జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను.వెంకటసుబ్బయ్య హుటాహుటిన ప్రవీణ్ హాస్పిటల్‌కి వెళ్ళి, సాయి యోగక్షేమాలు తెలుసుకొని, బంధువులతో మాట్లాడారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కొలిమిట్టపాలెం గ్రామంలోనీ పేకాట స్థావరంపై దాడి నిర్వహించి 14 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వీరేంద్రబాబు తెలిపారు. సమాచారం మేరకు గ్రామంలోని పాడుబడిన భవనంలో పేకాట నిర్వహిస్తున్నట్లు తెలియడంతో దాడి నిర్వహించి రూ.91 వేల నగదును స్వాధీన పరుచుకుని 14 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చవితి వేడుకలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-సంగం : వినాయక చవితి పండుగ రోజున వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కమిటీ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని సిఐ రవినాయక్ సూచించారు. బుధవారం సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలకు అసౌకర్యం కలిగేలా బహిరంగ ప్రదేశాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. కమిటీ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు నియమ నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. మైక్ పెర్మిషన్‌కు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా ఆ శాఖ నుండి అనుమతి పొందాలని సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలని సూచించారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-కావలి రూరల్: జాతీయ పౌష్టికాహారం వారోత్సవాల్లో భాగంగా కావలి మండల పరిధిలోని తుమ్మలపెంట పంచాయతీ చిన్న రాయుడుపాలెం గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లులకు పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఎటువంటి రోగాలు దరి చేరవని తెలిపారు. బాలింతలు గర్భిణులు మంచి పోషక విలువలున్న ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎన్‌కె సుప్రజ, అంగన్‌వాడీ టీచర్లు ప్రసాద్, అమ్మ రాధిక, లక్ష్మీ, సునంద, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : సంగంలోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సుమతి ఆధ్వర్యంలో బుధవారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పప్పు దినుసులు, కూరగాయల వల్ల కలిగే ప్రయోజనాలపై డైనింగ్ హాల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ కలా నైపుణ్యాన్ని ప్రదర్శించి పప్పు దినుసులు, కూరగాయలతో అంబేద్కర్, జాతీయ పక్షి నెమలి ఆకృతులను వేశారు. పోషకాహారం తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు గవర్నమెంట్ హైస్కూల్‌లో బుధవారం బైజూస్ ట్యాబ్‌లపై ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, విజమూరు, సంగం, అనుమసముద్రము పేట, చేజర్ల మండలాల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆత్మకూరు గవర్నమెంట్ హై స్కూల్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇచ్చిన బైజుస్‌లలో ఏమైనా లోపాలు ఉంటే అటువంటి లోపాల సవరణ గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షా ఎపిఒ ప్రసాద్, సిబ్బంది కెవిఆర్ మూర్తి, సురేంద్ర, ఎంఇఒ నజీర్ బాషా, చలపతి, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సోమవారపు భాస్కర రెడ్డి, ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత లక్ష్మి, మండలాల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : కాండ్ర గంగినాయుడు కుమారుడు కాండ్ర సతీష్ ఆదరణ కేంద్రానికి రూ.15 వేల విలువ చేసే నిత్యావసర వస్తువులను బుధవారం వితరణగా అందజేశారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని, సతీష్ ప్రతినెలా 1వ తేదీ తాము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సతీష్ నాయుడు దేవుడి లాగా వచ్చి ఆదరణ కేంద్రంలో మంచినీటి కోసం బోర్ వెల్ కూడా వేయించి అనాథలకు మంచినీటి సదుపాయం కల్పించి ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భవాని, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి స్థానిక ఎఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 31 వరకు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వలంటీరు, ఎఎన్ఎంలు ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వారికి కావాల్సిన అన్ని రకాలు పరీక్షలను యాప్‌లో నమోదు పరుస్తారన్నారు. నమోదు చేసిన ఆ గ్రామంలో జరిగే క్యాంపు నిర్వహించి అన్ని రకాల పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జువ్వలదిన్నె వైద్యాధికారి ప్రశాంతి మాట్లాడుతూ అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు, ఎంఇఒ నరసింహారావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కోటేశ్వరి, సుభాషిణి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నువ్వురుపాడు గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ అధికారి ఐజాక్‌ప్రవీణ్ బుధవారం సందర్శించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయ పరిధిలోని ప్రజలందరికీ జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించవలసినదిగా సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బందికి, గ్రామ వలంటీర్లకు సూచనలు జారీ చేశారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులందరూ ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో సెప్టెంబర్‌లో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ శ్రీదేవి అన్నారు. మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే జరుగుతుందన్నారు. 30వ తేదీ నుంచి వైద్య శిబిరాలు సచివాలయ పరిధిలో జరుగుతాయన్నారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

ఆఫ్ఘాన్‌కు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల జలాశయం వద్ద పరిశీలిస్తున్న సిపిఎం, రైతు సంఘాల నాయకులు

సోమశిల జలాశయం కింద దెబ్బతిన్న ఆఫ్రాన్ మరమ్మతులు చేపట్టాలని సిపిఎం జిల్లా నాయకులు చంద్ర రాజగోపాల్ పేర్కొన్నారు. రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా సోమశిల జలాశయం పూర్తిగా దెబ్బతిని, కింది భాగమైన ఆఫ్రాన్ పూర్తిస్థాయిలో దెబ్బతిందన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా అవివేక ఆలోచనల వల్ల పూర్తిస్థాయిలో సోమశిల జలాశయంలో నీటిని నిలువ చేయడం వల్ల వరద తాకిడి ఎక్కువగా ఉండటం వల్ల ఒక్కసారి గేట్లు ఎత్తడంతో ఆఫ్రాన్ పూర్తిగా దెబ్బతిందన్నారు. జిల్లా వరప్రసాది అయిన జలాశయం నాశనమైతే జిల్లా రైతాంగం బతకలేరని తెలిపారు. సోమశిల జలాశయం మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయిస్తున్నామని ప్రకటించిందని, కానీ బడ్జెట్లో కేటాయింపులు జరగకపోవడంతో మరమ్మతుల పనులు ఆగిపోయాయని తెలిపారు.

ప్రభుత్వం మరమ్మతుల కోసం కేటాయించిన రూ.100 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సోమశిల డైవర్షన్ కాలువను మొదట మరమ్మతులు చేస్తుంటే ఆ కాలువ ద్వారా డెల్టా రైతాంగానికి 10000 క్యూసెక్కుల నీరు అందించే అవకాశం ఉండేదన్నారు. వెంటనే ప్రభుత్వం సోమశిల జలాశయం మరమ్మతులు పూర్తి చేసి జిల్లా రైతాంగాన్ని కాపాడాలని కోరారు. సోమశిల జలాశయం పై సమగ్రమైన దర్యాప్తు నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, చంద్రమౌళి, గండవరపు సీనయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు గంటా లక్ష్మీపతి, రైతు సంఘం నాయకులు లక్కు ప్రసాద్, ఉప్పలపాడు మస్తాన్, సిపిఎం అనంత సాగరం కార్యదర్శి అన్వర్ బాషా, నాగుల పాటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నిరసన చేపడుతున్న జనసేన నాయకులు

రాముడుపాలెం మజారా పల్లిపాలెం గ్రామానికి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి గుడిహరి కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రామూడుపాలెం మజారా పల్లిపాలెం గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యల గురించి ఆయనతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకార గ్రామమైన ఈ గ్రామంలో కనీస అవసరాలైన రవాణా, విద్య, వైద్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులకు ఎన్నికల అప్పుడు ఈ గ్రామస్తులు కనిపిస్తారు తప్పితే మిగతా అప్పుడు కనిపించరా అని ప్రశ్నించారు. ఆస్పత్రికి వెళ్లాలంటే 10 మైళ్ల వెళ్లిన పరిస్థితి ఉందని గుర్తు చేశారు. కనీసం ఈ గ్రామంలో తాగడానికి నీళ్లు లేవని ప్రభుత్వానికి గత కొన్ని సంవత్సరాల నుంచి మొరపెట్టుకున్న ఏ నాయకుడు ఏ అధికారి ఈ గ్రామాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం కూడా తూ.తూ. మంత్రంగా జరిపి నాయుకులు చేతులు దులుపు కున్నారన్నారు. ఇకనైనా స్పందించి ప్రభుత్వం అధికారులు స్పందించి పల్లిపాలెం గ్రామస్తుల కష్టాలను తీర్చాలన్నారు. లేనిపక్షంలో పోరాటాలకు వెనుకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండాల మాధవరెడ్డి, అశ్వక్ వెంకట్రావు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటసుబ్బయ్య నియామకం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర వైసిపి ఐటి వింగ్ జోనల్ 6 ఇన్‌ఛార్జ్‌గా సింగనపల్లి గ్రామానికి చెందిన జి.వెంకట సుబ్బయ్యను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి నమ్మి ఉన్నతమైన పదవిని అప్పజెప్పినందుకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం పని చేసి మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, ప్రజలు తమ అవసరాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి వలంటీర్లను నియమించి మెరుగైన సేవలు అందించారన్నారు. వైసిపి రాష్ట్ర ఐటి వింగ్ ప్రెసిండెంట్ పోశంరెడ్డి సునీల్ కుమార్ రెడ్డికి, ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న ఎంఆర్‌పిఎస్ దీక్షలు

ప్రజాశక్తి-కావలి రూరల్

18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగనున్న పార్లమెంట్ అత్యవసర సమావేశాలలో ఎస్సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలన్న మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట రెండోరోజు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలలో నియోజవర్గ కన్వీనర్ అక్కిలిగుంట యేసు మాదిగ, మండల కన్వీనర్ కత్తి శివయ్య మాదిగ, మండల కన్వీనర్ బోయిన మనోహర్ మాదిగ, పట్టణ కోకన్వీనర్ మంద రసూల్ మాదిగ, జిల్లా కోకన్వీనర్ కొంజెటి రామ్ మోహన్, బోగోలు మండల కన్వీనర్ వై.జయరాజ్ మాదిగ, మంద మహేష్ మాదిగ, దర్శిగుంట వెంకటేశ్వర్లు మాదిగ, నూనె సుధాకర్, రావినూతల నందు, జె.దానం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని తిక్కవరం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన శ్రీహరి, మురళి, వెంకటరామయ్య, మరియమ్మలను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ విద్యార్థులు, తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్ర నారాయణస్వామి మాట్లాడుతూ బదిలీ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని, పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శారద, పద్మ విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద బుధవారం పార్టీ నాయకులు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు. మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మొదటి రోజు దీక్షలో మాలేపాటి సుబ్బానాయుడు కావలి పట్టణంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చారు. సిఎం డౌన్ డౌన్.., టిడిపి వర్ధిల్లాలి.. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ కార్యాలయ ప్రాంగణం మారు మోగింది. ఈ దీక్షలలో టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, బొట్లగుంట శ్రీహరినాయుడు, తటవర్తి వాసు, పోతుగంటి అలేఖ్య, మన్నవ రవిచంద్ర, మంచాల ప్రసాద్, మొగిలి కల్లయ్య, కుల్లూరు అశ్విని, ఇబ్రహీం, పల్లపు కుమార్, మేడికొండ సుకుమార్, షేక్.ఢఫీ, షేక్.మస్తాన్, చిట్టా బత్తిన మాల్యాద్రి, మక్కి శ్రీహరి, నేలపాటి మాల్యాద్రి, సురేంద్ర, నల్లమోతుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఉదయగిరి టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని రామారావు ఆదేశాల మేరకు చెంచలబాబు ఆధ్వర్యంలో బుధవారం కలిగిరిలో మొదటిరోజు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా చెంచలబాబు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రంలో దాదాపు 2.10 లక్షల మంది ట్రైనింగ్ పొంది లక్ష మందికి పైగా నేరుగా ఉద్యోగాలు మిగిలిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించింది రాష్ట్ర భవిష్యత్తు కోసమేనని అన్నారు. చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. నిరసన కార్యక్రమానికి జనసేన మండల అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జనసైనికులు కోసూరి సునీల్ ప్రదీప్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గంజం రాఘవేంద్ర, టిడిపి మండల కన్వీనర్ బి.వెంకటకృష్ణారెడ్డి, కాకు మహేష్, బి.రామారావు, ఒ.మాల్యాద్రి, సిహెచ్ తాతయ్య, లెక్కల రాంబాబు, బొల్లినేని వెంకటసుబ్బయ్య, జయరామిరెడ్డి, వెంగప నాయుడు, మాదాల శ్రీనివాసులు, చంద్రమౌళి, వరప్రసాద్ బొగ్గవరపు వేణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా కలిగిరిలో టిడిపి ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహారదీక్షకు జనసేన మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు సునీలు, ప్రదీప్, పొన్నం నాగేశ్వరరావు, కోసూరు సురేష్, బండారు మదన్, ఈర్నాల కృష్ణవంశీ, గురజాల వినోద్, బండారు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు, అరెస్టుకు నిరసనగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రేపటి నుండి ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష చేయడానికి ఆత్మకూరు టిడిపి నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి మద్దతుగా అన్ని మండలాల నుండి టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఉదయం 9.00 గంటలకు సదరు వేదిక వద్దకు చేరుకొని, జయప్రదం చేయాలని ఆత్మకూరు టిడిపి నాయకులు ప్రకటన ద్వారా తెలిపారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపడం జగన్ పాలన పతనానికి నాంది అని టిడిపి మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడుగా, మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి గా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి,ప్రజల హృదయాలను గెలిచిన నేత అని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి జైలుకు పంపడం దుర్మార్గం అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.వైసిపి చేసే దుర్మార్గాలను తీవ్రంగా ఖండించారు.

ప్రజాశక్తి-కోవూరు : ఓ పథకం ప్రకారం మాజీ సిఎం చంద్రబాబు నాయుడును అధికార పార్టీ కుట్రతోనే అరెస్ట్ చేయడంపై రాష్ట్ర ప్రజల్లో టిడిపిపై సానుభూతి పెరిగిందని కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలం రెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. బుధవారం కోవూరులో రిలే నిరాహార దీక్ష లో భాగంగా జరిగిన ప్రెస్ మీట్లో మాట్లాడారు. చంద్రబాబు శాంతి యుతంగా అందరూ ఉండాలని ప్రతి సారి తెదేపా కార్యకర్తలుకు పిలుపు ఇచ్చే వారని అన్నారు. కుట్రలు, కుతంత్రాలు టిడిపికి చేతకాదన్నారు. నిరంకుశ పాలనలో ప్రతి పక్ష టిడిపిని పూర్తిగా అణచి వేయాలను అంచెలంచెలు గా బాబు పై అక్రమ కేసులు పెట్టించడంలో జగన్ పాత్ర ఉందన్నారు. బాబును విడుదల చేసి వరకు పోరాటం చేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు తిరుమురు అశోక్ రెడ్డి, ఇంతా మల్లా రెడ్డి, ఎంపీటీసీ యద్దలపుడి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణ ప్రసాద్, జహంగీర్, షేక్ వహీద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఆత్మకూరు క్రీడాకారులు

గెలుపొందిన క్రీడాకారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జాతీయస్థాయి గ్రాప్లింగ్ కుస్తీ పోటీల్లో ఎపి తరపున నెల్లూరు, ఆత్మకూరు క్రీడాకారుల ప్రతిభా చాటారు. హర్యానాలోని రోహతక్‌లో 8వతేదీ నుంచి 11వ తేదీ వరకు గ్రాప్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయస్థాయి సబ్ జూనియర్స్ గ్రాప్లింగ్ కుస్తీ ఛాంపియన్ షిప్ పోటీలు అండర్-11, 15 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున నెల్లూరు, ఆత్మకూరు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా కేంద్రీయ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న ఎ.శ్రీనైనా, ఎ.వెంకట కోటేశ్వరరావు, ఉదయగిరి నవోదయ కృష్ణాపురంలో ఆరవ తరగతి చదువుతున్న ఎస్.విజయవర్ధన్, ఆత్మకూరు శ్రీనివాస స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఎస్ వి మల్లేష్, ఆత్మకూరు నలందా స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఎస్.భవదీప్, ఎస్.కె మహమ్మద్ ఫజల్‌లు, శ్రీ చైతన్య పదవ తరగతి చదువుతున్న కే లోకేష్ పాల్గొన్నారు. ఈ పోటీలలో సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ సాధించారు. ఈ క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చిన ఆత్మకూర్ కోచ్ యు రాంబాబు, నెల్లూరు కోచ్ ప్రేమ్ కుమార్ లను క్రీడ